# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 260 పేజీలు - 6 ఆదివారం 11 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# వయనాడ్ బాధితులకు అండ

- క్షతగాత్రులకు మోడీ పరామర్శ
- ఏరియల్ సర్వే ద్వారా విలయ ప్రాంత వీక్షణం
- సిఎం పినరయ్‌తో కలసి సమీక్ష
- అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రధాని హామీ



**తొలి అక్షరం/తిరువనంతపురం,ఆగస్టు 10:** కేరళలో ప్రకృతి ప్రకోపానికి బలైన వయనాడ్ బాధితులకు అండగా ఉంటామని ప్రధాని మోడీ ప్రకటించారు. వారికి తగి సహాయం అందిస్తామని అన్నారు. వయనాడ్ విలయ ప్రాంతంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. భారీ వర్షాలు, వరదలతో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులు, ప్రాణాలతో బయటపడిన వారిని మోదీ పరామర్శించారు. అనంతరం కేరళ సీఎం పినరయి విజయన్, గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్, కేంద్రమంత్రి సురేష్ గోపి, ఇతర యవనాడ్ ఉన్నతాఅధికారులతో ప్రధాని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. వయనాడ్‌లో కొండచరియలు విగిరిపడినప్పటి నుంచి ఘటనకు సంబంధించిన వివరాలను

వివరాలు 2లో



## గూగుల్ ప్రధాన కార్యాలయంలో

# సీఎం రేవంత్

- పలు అంశాలపై అధికారులతో చర్చ
- సెంటర్ విస్తరణకు జోయిటిస్ కంపెనీ సుముఖం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 10 :** అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. గూగుల్ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు.సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జోయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్ విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ విస్తరణ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది.

వివరాలు 2లో



# త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల జారీ

- మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం
- విధివిధానాలపై కసరత్తు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 10:** ఏళ్లుగా తెల్ల రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రేషన్ కార్డుల జారీ పక్రియను వేగవంతం చేసింది. అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా ఇదే అంశంపై రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయ్యింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఇతర మంత్రులు, సంబంధిత శాఖా అధికారులు హాజరయ్యారు. రేషన్ కార్డుల జారీపై మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం నాడు కొత్త రేషన్ కార్డుల మంజూరీపై సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం భేటీకి చైర్మన్‌గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవహరించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,

వివరాలు 2లో

# ఎస్సీ రిజర్వేషన్లను అన్ని రాష్ట్రాలు అమలు చేయాలి



- నాలుగు రాష్ట్రాల సిఎంలు ఇప్పటికే ముందుకు వచ్చారు
- రిజర్వేషన్ల అమలుకు ప్రధాని మోడీ నిర్దుష్ట హామీ
- రిజర్వేషన్లు అన్ని కుటుంబాలకు అందుబాటులోకి రావాలి
- ఢిల్లీలో మీడియాతో మందకృష్ణ మాదిగ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 10:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ రిజర్వేషన్ల వర్గీకరణపై ప్రధాని మోదీ నిర్దిష్టంగా హామీ ఇచ్చారని చెప్పారు. దిల్లీలో మందకృష్ణ మీడియాతో మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాకారంలో మోదీ, అమిత్‌షా పాత్ర ఎంతో ఉంది. ప్రధాని, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలి. వర్గీకరణ డిమాండ్ ఉన్న ప్రతి రాష్ట్రంలో ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలి. వెంటనే అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించాలని మోదీకి విజ్ఞప్తి చేశా. సుప్రీంకోర్టు ధర్మాసనంలోని ప్రతి జడ్జికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 70 ఏళ్లు దాటినా రిజర్వేషన్ల ఫలాలు చాలా కుటుంబాలకు అందలేదు. వర్గీకరణకు మద్దతుగా నిలిచిన ప్రతి నాయకుడికీ కృతజ్ఞతలు చెబుతున్నా. ఎస్సీ వర్గీకరణను దక్షిణాదిలో నలుగురు

వివరాలు 2లో

# తులం బంగారం కాదు.. ఉన్న లక్ష కూడా లేదు

- కుక్క కాటు బాధితులను ఆదుకోవాలి
- హైకోర్టు హెచ్చరించినా చలనం లేదు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**తొలి అక్షరం/సిద్దిపేట,ఆగస్టు 10 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎగవేత, కోతల ప్రభుత్వమని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. పింఛన్ పెంపు, రైతుబంధు, తులం బంగారం.. మాటలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఆయన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. పింఛన్ పెంపు దేవుడెరుగు, 2 నెలల నుంచి ఉన్న పింఛనే రావట్లేదని ఆరోపించారు. “తులం బంగారం దేవుడెరుగు. కేసీఆర్ ఇచ్చిన రూ.లక్ష కూడా ఎగ్గొట్టారు. అబద్ధాలు, మాయ మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. గ్రామాల్లో చెత్త పేరుకుపోతోంది. ట్రాక్టర్ డీజిల్‌కు కూడా డబ్బుల్లేవు.

వివరాలు 2లో

## తెలంగాణలో కొత్త విమనాశ్రయాల ఏర్పాటు

- పరిశీలిస్తామన్న మంత్రి రామ్మోహన్ నాయుడు


2లో




# తెలంగాణలో టిడిపి బలోపేతానికి కృషి

త్వరలోనే కొత్త అధ్యక్షుడి నియామకం

సభ్యత్వ నమోదు తదితర అంశాలపై చర్చించిన బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 10:** తెలుగు ప్రజల కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ అని, తెలంగానలోనూ పార్టీ బలోపేతం కావాల్సి ఉందని టిడిపి అధినేత, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో ముఖ్య నేతలతో చంద్రబాబు నాయుడు సమావేశం అయ్యారు. తెలంగాణాలో పార్టీ

వివరాలు 2లో

## మహనీయుల జీవిత చరిత్రతో

# మ్యూజియం



**అమరావతిలో ఏర్పాటు చేయడం సముచితం**

**కుప్పస్వామి చౌదరి విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు**

**తొలి అక్షరం/బాపట్ల,ఆగస్టు 10:** రాజధాని అమరావతిలో మహనీయుల జీవిత చరిత్రతో మ్యూజియం ఏర్పాటు చేయాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు. మహనీయుల జీవిత చరిత్రలు నేటి తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జాగర్లమూడిలో మాజీ ఎమ్మెల్యే కుప్పుస్వామి చౌదరి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయనకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య.. చీరాల రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వెంకయ్య నాయుడు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. . ప్రజా జీవితంలో ఉన్న నాయకులు హుందాగా వ్యవహరించాలి. రాజకీయాల్లో నేను ఒక్కటే మార్గం.. ఒక్కటే పార్టీలో ముందుకు సాగాను. పిల్లలందరూ అమ్మమ్మ, తాతయ్య, నాయనమ్మలతో గడిపే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. అలా చేస్తేనే వారికి మన సంప్రదాయాలు, విలువలు తెలుస్తాయి. నా చిన్నతనంలోనే మా అమ్మ గేదె పొడిచి చనిపోయారు. అమ్మమ్మ, తాతయ్యల వద్దే లోకజ్ఞానం నేర్చుకున్నా. తాతతో కలిసి పొలం పనులకు వెళ్లేవాడిని. వ్యవసాయం మన సంస్కృతి, సంప్రదాయం అని తెలిసేలా పిల్లలను తీర్చిదిద్దాలి’ అని అన్నారు.

## యూ ట్యూబ్ మాజీ సిఇవో సుసాన్ మృతి

- రెండేళ్లుగా క్యాన్సర్ పోరాడి మృత్యువాత
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సుందర్ పిచాయ్

**తొలి అక్షరం/క్యాలిఫోర్నియా,ఆగస్టు 10:** యూట్యూబ్ మాజీ సీఈవో సుసాన్ వోజ్‌కికీ కన్నుమూశారు. ప్రస్తుతం ఆమె వయసు 56 ఏళ్లు. సుసాన్ మరణవార్తను ఆమె భర్త డెన్నిస్ ట్రోపర్ సోషల్ మీడియా ద్వారా ధృవీకరించారు. ఈ మేరకు భావోద్వేగ పోస్ట్ పెట్టారు. రెండేళ్లుగా ఊపిరితిత్తుల క్యాన్సర్ తో పోరాడుతున్నట్లు చెప్పారు. ఇవాళ కుటుంబాన్ని వదిలేసి తిరిగిరాని లోకానికి వెళ్లిపోయిందంటూ భావోద్వేగానికి గురయ్యారు. యూఎస్‌కు చెందిన సుసాన్ 2014 నుండి 2023 వరకు యూట్యూబ్ సీఈవోగా పనిచేసిన విషయం తెలిసిందే. అంతకు ముందు ఆమె గూగుల్‌లో పనిచేశారు. ఈ నేపథ్యంలో సుసాన్ మృతిపై గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలు క్యాన్సర్‌తో పోరాడిన తన స్నేహితురాలు మరణించడం నమ్మశక్యంగా లేదని పేర్కొన్నారు. తను ఓ అద్భుతమైన వ్యక్తి అని, ఆమె లేని ప్రపంచాన్ని ఊహించడం కష్టమన్నారు. కాగా, గూగుల్‌లో సుసాన్ కీలక వ్యక్తిగా వ్యవహరించారు. ఇంటర్నెట్‌ను రూపొందించడంలో ముఖ్యపాత్ర పోషించారు.

## మహిళలకు ఆర్టీసీ శుభవార్త

- కార్గో సర్వీసుల్లో రాఖీల డోర్ డెలివరీ

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 10:** ఈ నెల 19వ తేదీన రాఖీ పండుగ నేపథ్యంలో టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. రాఖీ పండుగకు నాలుగైదు రోజుల ముందు నుంచి కార్గో సెంటర్లలో ప్రత్యేక కౌంటర్లు తెరిచేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.దూర ప్రాంతాల్లో ఉన్న తమ సోదరులకు సోదరీమణులు రాఖీలు పంపేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. రాఖీలతో పాటు స్వీట్ బాక్సులు, బహుమతులు, ఇతర సామగ్రిని కూడా పంపే అవకాశం కల్పించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాలకు రాఖీలను పంపించుకోవచ్చని పేర్కొన్నారు.ఇందుకోసం అన్ని బస్టాండ్లలోని కార్గో సెంటర్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్గో సెంటర్లలో బుక్ చేసిన 24 గంటల్లోనే రాఖీలను డెలివరీ చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. కార్గో అధికారులు కౌంటర్లు తెరవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, రాఖీల రవాణా ధర ఇంకా ఖరారు కాకపోవడంతో ఉన్నతాధికారుల అనుమతి కోసం వేచి ఉన్నారు. రాఖీల రవాణకు సంబంధించిన ధరల విషయంలో సోమవారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## డార్క్‌వెబ్ ద్వారా డ్రగ్స్ ఆర్డర్

- వలపన్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అరెస్ట్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 10:** డార్క్ వెబ్ ద్వారా డ్రగ్స్ కొనుగోలు చేసిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను తెలంగాణ నార్కోటిక్ పోలీసులు పట్టుకున్నారు. వెబ్ ద్వారా మాదకద్రవ్యాలను ఆర్డర్ చేస్తున్నట్టు అనుమానం వచ్చి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌పై పోలీసులు నిఘా పెట్టారు. జులై 31న డార్క్ వెబ్ ద్వారా డ్రగ్స్ రాష్ట్రానికి వస్తున్నట్టు సమాచారంతో అతనిపై దృష్టి పెట్టారు.అస్సాం నుంచి స్పీడ్ పోస్టులో ఖమ్మం జిల్లాకు మత్తు పదార్థాలు వస్తున్నాయని సమాచారం తెలుసుకున్నారు. ఈనెల 8న డ్రగ్స్ డెలివరీ చేస్తున్న క్రమంలో టీజీన్యాబ్, ఖమ్మం పోలీ సులు సంయుక్తంగా దాడి చేసి మత్తు పదార్థాలను స్వాదీనం చేసుకున్నారు. న్యూస్ పేపర్లో డ్రగ్స్ చుట్టి ప్లాస్టర్ అంటించి డెలివరీ చేసినట్టు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ కోనుగొలు చేసిన సమయంలో క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవాలు జరిపినట్లు టీజీన్యాబ్ పోలీసులు గుర్తించారు. పట్టుబడిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.

## తెలంగాణలో కొత్త విమనాశ్రయాల ఏర్పాటు

- పరిశీలిస్తామన్న మంత్రి రామ్మోహన్ నాయుడు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 10:** తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును పరిశీలిస్తామని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విమానాశ్రయాల భద్రతలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రయాణికులు సైతం విమానాశ్రయాల్లో తనిఖీలు, భద్రత పట్ల అవగాహన కలిగి ఉండి.. భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. చంద్రబాబు హయాంలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బీజం పడిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అప్పుడు ఇంత భూమి ఎందుకు కేటాయించారని పలువురు విమర్శలు చేశారన్నారు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్ నిర్వహించారు. రామ్మోహన్ నాయుడు పాల్గొని మొక్కలు నాటారు. తల్లిపేరు మీద మొక్క నాటాలన్న ప్రధాని మోడీ సూచనలతో ప్రతి ఒక్కూ మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ.. చంద్రబాబు దూరదృష్టితోనే శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కేంద్రమంత్రి సూచించారు.



## గూగుల్ ప్రధాన కార్యాలయంలో సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (అఓ ఖీ।లజీనిబిర ఖీ।టటా), మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు. హైదరాబారద్‌లో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. జోయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జోయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

## త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల జారీ

(మొదటి పేజీ తరువాయి)

దామోదర రాజనరసింహ హాజరయ్యారు.తెల్లరేషన్ కార్డుల పంపిణీకి విధివిధానాలపై మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహా, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కూడిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై చర్చించింది. రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ తెల్ల రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం లక్షన్నర, మాగాణి 3.50 ఎకరాలు, చెలక 7.5 ఎకరాలు ప్రామాణికంగా తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రెండు లక్షలుగా నిర్ణయించారు. పట్టణ ప్రాంతాల్లో భూములను కాకుండా వార్షిక ఆదాయాన్ని ఆధారంగా రేషన్ కార్డు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీలో లబ్దిదారుల ఎంపికకు విధి విధానాల రూపకల్పనలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయనున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ, శాసనమండలి సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. వాందరికీ సమాచారం చేరేలా లేఖలు రాయాలని అధికారులను ఆదేశించింది మంత్రివర్గ ఉపసంఘం. తెల్ల రేషన్ కార్డుల జారీ కోసం సక్సేనా కమిటీ సిఫారసుల పరిశీలించడం, దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డుల అర్హత ప్రమాణాలను పరిశీలించాలను అధికారులను మంత్రులు ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో తెల్ల రేషన్ కార్డు ఉండి తెలంగాణలోనూ వైట్ రేషన్ కార్డు ఉంటే తీసివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్ష వార్షిక ఆదాయం లేదా మాగాణి 3.50 ఎకరాలు, లేదా చెలక 7.5 ఎకరాల లోపు భూమి ఉన్నవారినే ఎంపిక చేయాలని ప్రతిపాదించారు. పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల గరిష్ట వార్షికాదాయం ఉన్న వారినే అర్హులుగా నిర్ణయించాలని సూచించారు. అన్ని పార్టీలు, ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకోవాలని ఉపసంఘం నిర్ణయించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలకు లేఖలు రాసి సూచనలు తీసుకోవాలని నిర్ణయించింది. రెండు రాష్ట్రాల్లో రేషన్ కార్డులున్న వారికి ఆప్షన్ ఇవ్వాలని ప్రతిపాదించింది. సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. సక్సేనా కమిటీ సిఫారసులను రేషన్ కార్డుల మంజూరుకు పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులుండగా.. పెండింగులో 10 లక్షల దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు.

## తులం బంగారం కాదు.. ఉన్న లక్ష కూడా లేదు

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్న భోజనం కార్మికులకు 8 నెలలుగా జీతాలు లేవు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లలో పని చేసే కార్మికులకు జీతాల్లేవు. గ్రామాల్లో కుక్కలు, వసతి గృహాల్లో ఎలుకలు దాడి చేస్తున్నాయి" అని హరీశ్‌రావు అన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో వీధి కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వీధి కుక్కల దాడులపై పలుమార్లు హైకోర్టు హెచ్చరించినా కాంగ్రెస్ సర్కార్ మొద్దు నిద్ర వీడట్లేదని మండిపడ్డారు.నిన్న ఒక్కరోజే వరంగల్ ఎంజిఎం ఆస్పత్రిలో పసికందు మృతదేహాన్ని కుక్కలు పీక్కతినడం, హైదరాబాద్ శివారులోని నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో మరో దివ్యాంగ చిన్నారి మర్మాంగాలపై కుక్కల దాడి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నాలుగేళ్ల చిన్నారి కుక్కల దాడిలో గాయాలపై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి.. వంటి హృదయవిధారక ఘటనలు జరగటాన్ని చూసి కూడా ప్రభుత్వం చలించక పోవడం అమానవీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చెత్తాచెదారం పేరుకుపోయిన ప్రాంతాల్లో వీధికుక్కల బెడద మరింత ఎక్కువైంది. మున్సిపల్ టౌన్లలో పురపాలక శాఖ వైఫల్యం వల్ల వీధి కుక్కల నియంత్రణ లేకుండా పోయింది. అంతే కాక సరైన నిధుల కేటాయింపు లేక కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేసే వ్యవస్థ కూడా అసలు సరిగా పనిచేయడం లేదు. దీనివల్ల వీధి కుక్కల సంతానం విపరీతంగా పెరిగిపోయింది. ఇప్పటికే పలుమార్లు హైకోర్టు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర వదలడం లేదు అని హరీశ్‌రావు మండి పడ్డారు. ప్రభుత్వం వెంటనే కుక్కకాటు దాడులు అరికట్టే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలి. కుక్కకాటు ఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడిన వారికి నష్టపరిహారం చెల్లించాలి. ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా కుక్కకాటు బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూడాలి, యాంటీ రేబీస్ మందులు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఆస్పత్రుల్లో అందు బాటులో ఉంచాలి. దీంతోపాటు వీధి కుక్కల నియంత్రణ కోసం సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి.క్రమంతప్పకుండామానిటర్ చేస్తూ సంఖ్య పెరగకుండా చూసుకోవాలని హరీశ్‌రావు సూచించారు.

## వయనాడ్ బాధితులకు అండ

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విపత్తులో వందలమంది తమ సర్వస్వాన్ని కోల్పోయారని అన్నారు. ప్రకృతి విలయంలో వాళ్ల కలలన్నీ కల్లలైపోయాయని అన్నారు. ఈ దుఃఖ సమయంలో మీకు అండగా ఉంటామని బాధితులకు చెప్పినట్లు తెలిపారు. 'ఈ రోజు నేను రిలీఫ్ క్యాంపులో బాధితులను స్వయంగా కలిశాను. గాయపడిన వారిని ఆసుపత్రిలో పరామర్శించాను. వారు చాలా కష్ట పరిస్థితిలో ఉన్నారు. వయనాడ్ విలయంలో చిక్కుకున్న వారికి అండగా నిలవాలి. అంతా కలిసి పనిచేస్తేనే బాధితులకు అ అండ దక్కగలదు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు అంతా కలిసి పనిచేయాలి. ఆప్తులను కోల్పోయిన వారికి అండగా నిలుద్దాం. రాష్ట్ర ప్రభుత్వం నష్టం అంచనాలు పంపిన వెంటనే ప్రకృతి విపత్తు సాయం అందిస్తాం అన్నారు. సంఘటన జరిగిన రోజు ఉదయం నేను సిఎం పినరయి విజయన్‌తో మాట్లాడాను. మేము సహాయం అందజేస్తామని, వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చాను. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్. సైన్యం, పోలీసులు, వైద్యులు, ప్రతి ఒక్కరూ బాధితులకు వీలైనంత త్వరగా సహాయం చేయడానికి ప్రయత్నించారు. మృతుల కుటుంబీకులు ఒంటరిగా లేరని నేను హామీ ఇస్తున్నాను. వారికి మేము అండగా ఉన్నాం. కేరళ ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం వారికి సాయం చేస్తోందని తెలిపారు. వయనాడ్ కొండచరియల ప్రకృతి విపత్తును ప్రధాని మోదీ శనివారం హెలికాప్టర్ ద్వారా వీక్షించారు. ఢిల్లీ నుంచి విమానంలో కేరళకు బయలుదేరిన ప్రధాని.. ఉదయం 11 గంటలకు కన్నూర్ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు. ఆయన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ రిసీవ్ చేసుకున్నారు. అక్కడ నుంచి ఓ ప్రత్యేక విమానంలో వయనాడ్ బయలుదేరారు. కొండచరియలు సంభవించిన చూరల్ మలా, మండక్కై ప్రాంతాలలో ఏరియల్ సర్వే నిర్వహించారు. రెస్క్యూ ఆపరేషన్, సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల గురించి అధికారులను ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులను కలుసుకోని మాట్లాడారు. వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి విళయ తాండవం వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించారు. అధికారులతో కేంద్ర సహాయం గురించి చర్చించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను కలుసుకున్నారు. తర్వాత ప్రాణాలతో బయటపడిన వారిని కలిసి కొండచరియల విధ్వంసం గురించి తెలుసుకోనున్నారు. ఆయనతోపాటు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్లను అన్ని రాష్ట్రాలు అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సీఎంలు వెంటనే స్వాగతించారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఏపీ సీఎం చంద్రబాబు ముందుగానే స్పందించి స్వాగతిస్తున్నట్లు చెప్పారని మందకృష్ణ మాదిగ అన్నారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం జరిగిన టీడీపీ పోలిట్‌బ్యూరో సమావేశంలో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని సంతోషం వ్యక్తం చేశారు. ఆయనను కలిసి ధన్యవాదాలు తెలుపుతామన్నారు. విదేశీ పర్యటన నుంచి రాగానే సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలిసి ధన్యవాదాలు చెబుతామని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. కాగా మందకృష్ణ మాదిగ శుక్రవారం రాత్రి ఢిల్లీలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాను కలిసారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వారిని కలిసారు. . దాదాపు 30 నిమిషాలపాటు ప్రధానితో భేటీ అయిన మందకృష్ణ ఎస్సీ వర్గీకరణకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే, మంద కృష్ణను ఆప్యాయంగా పలకరించి హత్తుకున్న ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ. తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ త్వరితగతిన అమలు అయ్యేలా చూడాలని కోరారు. వర్గీకరణ అంశంపై కొందరు సుప్రీం కోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్న నేపథ్యంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుగ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది.

## తెలంగాణలో టిడిపి బలోపేతానికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

పునర్నిర్మాణం పై చర్చ జరిగింది., ప్రస్తుతం ఉన్న పార్టీ పదవులు అన్ని రద్దు చేసినట్లు.., రాష్ట్ర నూతన అధ్యక్ష ఎన్నికకు త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ స్థాయిలో సభ్యత్వాల నమోదు కార్యక్రమం చేపట్టాలని చంద్రబాబు సూశించారు. తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తెచ్చేలా పని చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. అందరినీ చూడడానికి ఇక్కడికి వచ్చాను. ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క సారే వచ్చాను. మరోసారి ఇక్కడ అందరినీ కలిసి రెండు గంటలు గడుపుదామని వచ్చాను. ఇక్కడ వచ్చిన తరువాత నాకు ఇచ్చిన ప్రతి అప్లికేషన్ తీసుకున్నాను. ఇక్కడ పార్టీ నీ మరోసారి బలోపేతం చేయాలని అందరూ కోరుకుంటున్నారు.. ఇక్కడ పార్టీలో పని చేయడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నారు.. వారందరి కోసం పార్టీ బలపర్చాలని అనుకుంటున్నాము.. పార్టీ ఎలా బలపర్చాలనేది ఆలోచన చేస్తున్నాము.. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితిలో ఇక్కడ అధ్యక్షున్ని పెట్టలేదు.. ఇక్కడ గత రెండు ఎన్నికలకి దూరంగా ఉన్నాము.. ఊహా జనిత ప్రశ్నలకు సమాధానం చెప్పాను..పార్టీ ని ఎలా బలోపేతం చేయాలని, ప్రజలకు ఎలా సేవలు అందించాలి అనేది ఆలోచిస్తునాం.. తెలుగు ప్రజల కోసం నిరంతరం పని చేసిన పార్టీ టీడీపీ. ఆంధ్రపదేశ్ లో వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. దానిని దారి లోకి తెచ్చుకోవాలి. తెలంగాణలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను. తెలుగు ప్రజల మనోభావాల కోసం పని చేస్తాము. ఇప్పుడు ఏపీలో ఆలయాలపై దాడులు జరగడం లేదు. గత ప్రభుత్వంలో ఆలయాలపై దాడి చేసిన వారిని పై చర్యలు తీసుకుంటాం. తెలంగాణలో తెలుగు జాతి ఎదగాలి. విజన్ 2047 కోసం పనిచేస్తాం. 2047 వరకు ప్రపంచంలో ఉన్న తెలుగు వారు ఉన్నత స్థాయిలో ఉండేలా చేయడం నా లక్ష్యం. ఆ రోజు 2024 అని మాట్లాడితే నన్ను 420 అన్నారు. సెల్ ఫోన్ గురుంచి మాట్లాడితే నన్ను హేళన చేశారు. రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాలు టెక్నాలజీలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతాయని ఆయన అన్నారు. అరవింద్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 273 మంది పోలీస్ సిబ్బంది బదిలీ

- సీసీఎస్‌లో భారీ ప్రక్షాళన
- కార్ హెడ్ క్వార్టర్స్‌కు 81 మంది అటాచ్
- సీపీ శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీ

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 10:** కమిషనరేట్ పరిధిలో వివిధ స్థాయిలో పనిచేస్తున్న 273 మంది పోలీస్ సిబ్బందిని బదిలీ చేస్తూ..శుక్రవారం రాత్రి సీపీ శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కొందరు ఇన్‌స్పెక్టర్లను మల్టీజోన్‌కు పంపించగా, అక్కడి నుంచి వచ్చిన వారితో పాటు వెయిటింగ్‌లో ఉన్న కొందరికి పోస్టింగ్‌లు ఇచ్చారు.బదిలీ అయిన వారిలో 51 మంది ఇన్‌స్పెక్టర్లు, 81 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లతో పాటు వివిధ పోలీస్‌స్టేషన్లకు గతంలో అటాచ్‌మెంట్‌లో ఉన్న మరో 10 సబ్ ఇన్‌స్పెక్టర్లు సైతం ఉన్నారు. 141 మంది ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లను బదిలీ చేశారు. ప్రత్యేకంగా ఇందులో 22 మందిని సైబర్‌క్రైమ్‌కు, 16 మందిని సీసీఎస్‌కు కేటాయించారు.కాగా, సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సీసీఎస్)లో భారీ ప్రక్షాళన చేశారు. 81 మంది సిబ్బందిని ఒకేసారి కార్(సిటీ ఆర్మ్‌డ్ రిజర్వు) విభాగానికి అటాచ్ చేశారు. సీపీగా బాధ్యతలు చేపట్టిన తరువాత పంజాగుట్ట ఠాణాలో ఒకేసారి భారీగా బదిలీలు చేసిన విషయం తెలిసిందే. అదే తరహా సీసీఎస్‌లోనూ తాజాగా బదిలీలు జరిగాయి. కేసుల సెటిల్‌మెంట్లు, అవినీతి ఆరోపణలు రావడంతో చర్యలు తీసుకున్నారు.

## మానసిక బాధ,ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



తొలి అక్షరం/ నర్సింహులపేట, ఆగస్టు10: నర్సింహులపేట మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామానికి చెందిన గండి కృష్ణమూర్తి 70 సంవత్సరాలు తను గత కొద్దీ సంవత్సరాలు గా ఆరోగ్యం బాలేక మానసికంగా బాధపడుతు ఆర్థిక ఇబ్బందుల వలన గతం లో 3 సార్లు ఆత్మహత్య కి ప్రయత్నం చేసి విఫలం జరిగి ఆరోగ్యం నయం కాకపోవడం వలన అతను శనివారం ఉదయం పంట పొలాల్లో ఉన్న మర్రి చెట్టుకి ఉరివేసుకొని చనిపోవడం జరిగినది.ఆ కుటుంబ సభ్యులు గండి కృష్ణ మూర్తి కొడుకు కమలాకర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సతీష్ తెలిపారు.అనంతరం మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఏడుపాయల ఆలయంలో చోరీ




తొలి అక్షరం/పాపన్న పేట,ఆగస్టు10: ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో చోరీ జరిగిన సంఘటన శనివారం చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...శుక్రవారం అర్ధరాత్రి 12.30గంటల సమయంలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఆలయంలో మండపానికి ఉన్న గేటును ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించారు.మండపంలో ఉన్న రెండు హుండీలను ఎత్తుకెళ్లారు.ఆలయానికి కొంత దూరంలో ఉన్న చెట్ల పొదల వద్దకి తీసుకువెళ్లి రెండు హుండీల తాళాలు పగుల గొట్టి వాటిల్లో ఉన్న రూ.3వేలు ఎత్తుకెళ్లారు.విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీనివాస్ గౌడ్,సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.క్లూస్ టీం సభ్యులు వచ్చి ఆధారాలు సేకరించారు.ఆలయ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుఎస్సైపేర్కొన్నారు.నిందితులకోసంగాలిస్తున్నట్లు తెలిపారు.

## బిజెపి హర్‌ఘర్ తిరంగా యాత్ర

**- రాజ్‌కోట్‌లో ప్రారంభించిన జెపి నడ్డా**

తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 10: బిజెపి హర్‌ఘర్ తిరంగా యాత్ర ప్రారంభం అయ్యింది. గుజరాత్ రాజ్‌కోట్‌లో జెపి నడ్డా దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరంగా యాత్రకు శ్రీకారం చుట్టారు.భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మరికొద్ది రోజుల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో 'హర్ ఘర్ తిరంగా' పేరిట బీజేపీ ప్రచార కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమాన్ని జాతీయ పండగగా నిర్వహించాలని జులైలో మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు పాల్గొని జాతీయ పతాకంతో సెల్ఫీ దిగి.. ఆ చిత్రాన్ని హర్‌తిరంగా.కామ్ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం విదితమే. ఆగస్ట్ 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు దేశంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ తిరంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనుంది. అలాగే ఆగస్ట్ 12, 13, 14 తేదీల్లో స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించనుంది. అదే విధంగా ఈ మూడు రోజులు యుద్ధ స్మారకాలను సందర్శించిన స్వాతంత్ర్య సమరంలో అమరులైన వారికి నివాళులర్పించనుంది. ఇక ఆగస్ట్ 14వ తేదీ దేశ విభజన జరిగిన నేపథ్యంలో మౌన ప్రదర్శన చేపట్టనుంది. ఆగస్ట్ 13 నుంచి 15వ తేదీ వరకు నివాసాలపై, వ్యాపార కేంద్రాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని ప్రజలకు బీజేపీ సూచించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పార్టీ శ్రేణులంతా పాల్గొనాలని ఆ పార్టీ సీనియర్ నేత తరుణ్ చుగ్ పిలుపు నిచ్చారు. దేశవ్యాప్తంగా ప్రతి బూత్‌లో త్రివర్ణ పతాకం ఎగురవేయాలన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న బీజేపీ రాష్ట్ర నేతలు, మోర్చ బృందాలు, జిల్లా పార్టీ అధ్యక్షులు అంతా పాల్గొనాలన్నారు. ఆగస్ట్ 11 నుంచి ఆగస్ట్ 15వ తేదీ వరకు జరుగుతున్న ఈ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలని పార్టీ శ్రేణులకు తరుణ్ చుగ్ ఆదేశించారు. 2022 నుంచి దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా ప్రచారా కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుగుతుందని ఈ సందర్బంగా తరుణ్ చుగ్ గుర్తు చేశారు.



# గ్రామీణ వైద్యులు పరిమితి మించి వైద్యం చేయరాదు

**- గ్రామీణ వైద్యులకు అవగాహన కల్పించిన ఎస్సై ఉపేందర్**





తొలి అక్షరం/పెద్దవంగర,ఆగస్ట్10: గ్రామీణ వైద్యులు పరిమితి మించి వైద్యం చేయరాదనీ ఎస్సై ఉపేందర్ అన్నారు.శనివారం పెద్దవంగర మండలంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఆర్ఎంపి,పిఎంపి అవగాహనా సదస్సులో పెద్దవంగర ఎస్సై ఉపేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ఆర్ఎంపీ,పిఎంపి లు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలనీ రోగినీ తదుపరి పెద్ద ఆసుపత్రికి తరలించి సరి అయిన వైద్యం చికిత్స అందేవిందంగా చూడాలని అన్నారు.రోగి ప్రాణాలు నిలబెట్టే విధంగా ఉండాలని కోరారు.రోగి ప్రాణాల పై ఏ మాత్రం అశ్రద్ధ చేసిన సహించేది లేదని హెచ్చరించారు.సీజనలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ, మలేరియా వ్యాధుల మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కి లేదా అందుబాటులో ఉన్న ప్రాథమిక కేంద్రానికి పంపించాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి,పిఎంపి మండల అధ్యక్షులు గుల్లపెల్లి సదానందం,ఉపాధ్యక్షులు తలారి సోమన్న,గౌరవ అధ్యక్షులు పొడిశెట్టి సైదులు, కోశాధికారి గుడ్ల రమేష్,సీనియర్ వైద్యులు సుదగాని రామ్మూర్తి,నానం శ్రీనివాస్,గుగులోత్ వెంకన్న, సత్యనారాయణ,రాము,భూక్యా వెంకన్న,రాజశేఖర్, శ్రీనివాస చారీ,భాస్కర్,ఎస్కే సలీమ్ పాషా,సోమయ్య, శ్రీనివాస్,ఖలీల్ పాషా,పోలీస్ సిబ్బంది,మండల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## బీజేవైఎం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాగు నవీన్



తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్ట్10: భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గా తొర్రూర్ పట్టణానికి చెందిన కాగు నవీన్ ను నియామకం చేసినట్లు బీజేవైఎం మానుకోట జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ తెలిపారు.శనివారం మానుకోట జిల్లా కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేవైఎం నూతన జిల్లా కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. దీనిలో భాగంగానే తొర్రూర్ పట్టణానికి చెందిన కాగు నవీన్ బీజేవైఎం కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి తొర్రూర్ అర్బన్ అధ్యక్షుడు గా భాద్యతలను విజయవంతంగా పూర్తి చేశాడని,అతని సేవలను గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.కాగు నవీన్ 2012 నుండి బిజెపి అనుబంద బీజేవైఎం లో వివిధ స్థాయిలో పదవులు పొంది నేడు మహబూబాబాద్ జిల్లా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం అయిన నవీన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ...తన నియామకానికి కృషి చేసి భాద్యతలను అప్పగించిన బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు వైవి రావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ లకి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి కి బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్,బీజేపీ తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్,రాష్ట్ర జిల్లా నాయకులకు తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

## గద్దర్ అవార్డ్స్ కరపత్రం ఆవిష్కరణ చేసిన మాజీ మంత్రి దయాకర్ రావు



తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్ట్10: గిద్దెగళం రామ్ నరసయ్య ఆధ్వర్యంలో గద్దర్ అవార్డ్స్ కరపత్రం ను శనివారం స్థానిక తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదు గా ఆవిష్కరించారు.అనం తరం ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ...ప్రజా కళలకు అద్దం పట్టే విధంగా కళాకారుల ను, కవులను నూతన ఉత్సాహాన్ని పెంపొందించే విధంగా ఎంపిక చేసిన వారికి ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న పేరిట ఈ అవార్డ్స్ ను గిద్ద గళం ఆధ్వర్యంలో అందజేయడం అభినందనీయం అన్నారు.కవులు కళాకారులు ఎప్పుడూ ప్రజల కోసమే పని చేయాలన్నారు.ప్రజా కళలు కవులు వర్ధిల్లాలని అన్నారు.కళాకారుడు గిద్దె రాంనర్సయ్య వారి బృందాన్ని అభినందించారు.తొర్రూర్ పాలకుర్తి నియోజ కవర్గ ప్రజలంతా అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.వివరాల కు గిద్దె రాంనర్సయ్య,9440206468 ఫోన్ లో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో జూపాక శివ,గట్టగళ్ళ సంజీవ, గొలుసుల రంజిత్,గుండెకారి సునీల్,ఉప్పరపల్లి రాజు, తోపాటు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేండ్లకు ఇవ్వడం విడ్డూరం

**- పదవి విరమణ పై పక్షపాతి ఎలా??**

**- టిపిటిఎఫ్ జిల్లా అద్యక్షులు చుంచు శ్రీశైలం**

తొలి అక్షరం/నెల్లికుదురు,ఆగస్ట్10: ఉద్యోగ పదవి విరమణ ప్రయెజనాల చెల్లింపులు నాలుగేండ్లకు ఇవ్వడం చాలా విడ్డూరమని టిపీటిఎఫ్ జిల్లా అద్యక్షులు చుంచు శ్రీశైలం అన్నారు.నెల్లికుదురు మండల సబ్ కమిటీ సమావేశం శనివారం మండల అద్యక్షులు వై.యాకయ్య అధ్యక్షతన టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో నిర్వహించగా ఈ సమావేశానికి జిల్లా అద్యక్షులు చుంచు శ్రీశైలం ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ విరమణ పొందుతున్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు చెల్లించవలసిన గ్రాట్యూటీ,కమ్యూటేషన్ లాంటి ఆర్థిక లబ్ధిని నాలుగు సంవత్సరముల తర్వాత 2028 లో చెల్లిస్తామని ప్రభుత్వం మంజూరు ఉత్తర్వుల్లో పేర్కొనడం విడ్డూరంగా ఉందని అన్నారు.25 నుండి 30 సంవత్సరాలకు పైబడి సర్వీస్చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ అనంతరం ఇవ్వాల్సిన అన్ని ప్రయోజనాలను అందజేసి గౌరవంగా ప్రభుత్వ వాహనంలో ఇంటికి పంపించాల్సి ఉండగా, ఇలాంటి వింత పోకడలతో ఆర్థికంగా నష్టం కలిగించే విధానాలతో అవమానించడం సరైనది కాదని ప్రభుత్వం ఇట్టి విషయంపై పునారాలోచించుకోవలన్నారు. రిటైర్ అవుతున్న ఉద్యోగులకు ఆర్థిక లబ్ధిని వెంటనే చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ విధానాన్ని విరమించేంత వరకుపోరాడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కే పద్మావతి,ఎస్.ప్రవీణ్ కుమార్,కార్యదర్శి మధుసూదన్,జిల్లా కౌన్సిలర్ జె.రాజు తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై కూచిపూడి జగదీష్





తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్ట్10: మారుతున్న కాలంతో పాటు అదేవిధంగా టెక్నాలజీ కూడా వృద్ధి చెందుతూ వస్తుంది.ప్రతి ఒక్కరు ఆన్లైన్ లో నగదు లావాదేవీలు సులభతరంగా వినియోగించుకుంటున్నారు.అదే అదునుగా భావించిన సైబర్ క్రైమ్ నేరస్తులు ఈజీగా తమ బ్యాంకు ఖాతా నుంచి డబ్బును దోచేస్తున్నారని తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మొదటగా తిరుమలాయపాలెం మండల ఎస్సైగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మండల విలేకరులతో మొదటి సమావేశంలో ఒకర్నకరు పరిచయం చేసుకొని మండల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్,ఈ మెయిల్,వాట్సప్ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ను క్లిక్ చేస్తే,మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు.ప్రజలు తమ వ్యక్తిగత,బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు.ఫోన్‌లలో ఓటీపీ,ఓఎల్ఎక్స్,పేటీఎం, గూగుల్ పే,ఫోన్ పే,కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు.ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు.కాల్ చేసే సమయంలో తొలి గంట సేపు పోలీసులకు అందించే సమాచారం అత్యంత కీలకమైనదని తెలిపారు.మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు,పోక్సో కేసుల పర్యవసానాలు,సీసీ కెమెరాల ఉపయోగాలు,రైతులు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవహగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై రాఘవయ్య,కానిస్టేబుళ్ళు హరికృష్ణ,వీరాస్వామి, కిషన్,రమా,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటా...

**- కార్యకర్తలకు అండగా ఉంటా ... - పార్టీ మారే ప్రసక్తి లేదు**

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



తొలి అక్షరం/ తొర్రూర్ రూరల్,ఆగస్ట్10: కార్యకర్తలను కంటికి రెప్పల కపడుకుంటనని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.శనివారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ...పార్టీ కొరకు పని చేసే కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని సాధ్యం కానీ హామీలతో గారడి చేసి గద్దెకింది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని పేర్కొన్నారు.సోషల్ మీడియాలో తనపై వస్తున్నటువంటి పార్టీ మార్పుపై పుకార్లను నమ్మవద్దాన్ని కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి అన్ని విధాలుగా కార్యకర్తలకు అండగా ఉండి గెలుపు కొరకు కృషి చేస్తానన్నారు.త్వరలోనే గ్రామ గ్రామాన రివ్యూ మీటింగ్ లు పెట్టి కష్టపడే ప్రతి కార్యకర్తకి తగిన గుర్తింపు ఇస్తూ పార్టీ బలోపేతానికి భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,పార్టీ అధ్యక్షులు సీతారాములు,మాజీ జెడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్ప్రమోద్ కుర్ర శ్రీనివాస్,ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మదర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో ఘనంగా బోనాల సంబరాలు



తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్10: నర్సంపేట పట్టణంలోని స్థానిక మదర్స్ ల్యాండ్ హైస్కూల్లో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగినది.బోనాల సంబరాల కార్యక్రమంలో అన్ని తరగతుల విద్యార్థినీ-విద్యార్థులు, ఉపాధ్యాయుని-ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలను విజయవంతం చేయడం జరిగింది.చైర్మన్ పాషికంటి రమేష్ మాట్లాడుతూ...మారుతున్న కాలంలో విద్యార్థి విద్యార్థులకు మన సంస్కృతులు మన వేష భాషలు మర్చిపోకూడదు అనే ఉద్దేశంతో మన పండుగలను గుర్తు చేస్తూ సాంప్రదాయాలను గుర్తు చేస్తూ ఇలాంటి కార్యక్రమంలో జరుపుకోవడంలో ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు.విద్యార్థిని విద్యార్థులు నృత్య ప్రదర్శనతో అందర్నీ అలరించారు. కరస్పాండెంట్ పాసి కంటి నవిత, పద్మ,రూపవతి,అనిత,సంధ్య,మంజుల సరిత, దామోదర్,సుధాకర్,కిరణ్,మీటియా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# సుంకిశాలపై కాంగ్రెస్ దాగుడుమూతలు

**- ప్రమాదాన్ని దాచిపెట్టడంలో ఆంతర్యం**

**- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శ**



**తొలి అక్షరం/సూర్యాపేట,ఆగస్టు 10:** సుంకిశాల ప్రాజెక్టు పనులు చేపడుతున్న ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, సీఎం చేతగానితనం వల్లే ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిందని వ్యాఖ్యానించారు. హడావుడిగా, ఆగమాగం పనులు చేయించడం వల్లే రిటైనింగ్ వాల్ కూలినట్టు తెలుస్తోందని అన్నారు. ప్రమాదం జరిగిన దాదాపు వారం రోజుల పాటు ఆ విషయం బయటకు రాకుండా ప్రభుత్వం దాచిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్ల హైదరాబాద్ ప్రజలకు తీరని నష్టం జరిగిందని, కోట్లాది రూపాయల ప్రజల సంపద నీట మునిగిందని అన్నారు. హైదరాబాద్ నగరానికి తాగునీటి కష్టాలు ఉండకూడదని తాము సుంకిశాల ప్రాజెక్టు పనులను వేగంగా చేపట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ప్రాజెక్టును పట్టించుకోలేదని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టుపై కాంగ్రెస్ అడ్డగోలు విమర్శలు చేసింది. అవన్నీ అబద్దాలేనని తేలిపోయింది. ఇప్పుడు అక్కడ పది లక్షల క్యూసెక్కుల వరద పోతున్నా బ్యారేజీ చెక్కు చెదరలేదు. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉన్నా.. కేసీఆర్‌కు పేరు వస్తదని ఈ ప్రభుత్వం ఆ పనిచేయడం లేదని దుయ్యబట్టారు. సుంకిశాల ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం తప్పు లేకుంటే, జరిగిన ప్రమాదాన్ని ఇన్ని రోజులుగా ఎందుకు దాచారని కేటీఆర్ ప్రశ్నించారు.

# బంగ్లాలో మరోమారు అల్లర్లు

**- సుప్రీం జడ్జిలు లక్ష్యంగా నిరసనలు**

**- తక్షణం జడ్జిలు రాజీనామా చేయాలంటూ ఆందోళన**

**తొలి అక్షరం/ఢాకా,ఆగస్టు 10:** బంగ్లాదేశ్‌లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఈసారి నిరసనకారులు సుప్రీంకోర్టును లక్ష్యంగా చేసుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఇతర న్యాయమూర్తులు దిగిపోవాలంటూ కోర్టు వద్ద నిరసనలు చేశారు. దాంతో ఆయన దిగొచ్చారు. తాను రాజీనామా చేస్తానని వెల్లడించారు. బంగ్లా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి.. ఇతర న్యాయమూర్తులతో సమావేశానికి పిలుపునిచ్చారు. అయితే దీనికి తాత్కాలిక ప్రభుత్వం అనుమతి లేదని, అలాగే ఆయన దేశం విడిచి పారిపోవచ్చనే వార్తలతో ఈ నిరసనలు ఒక్కసారిగా చెలరేగాయి. విద్యార్థులతో పాటు పలువురు నిరసనకారులు సుప్రీంకోర్టు వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. దీంతో న్యాయమూర్తుల సమావేశం అర్ధంతరంగా ఆగిపోయింది. అక్కడితో శాంతించని ఆందోళనకారులు కోర్టును చుట్టుముట్టారు. చీఫ్ జస్టిస్ గంటలో దిగిపోవాలంటూ డిమాండ్లు చేయగా.. ఆయన అందుకు అంగీకరించాల్సి వచ్చింది. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా ఇటీవల వైదొలిగిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి యూనస్‌ను సారథిగా నియమితులయ్యారు. జులై నుంచి దశలవారీగా జరుగుతోన్న ఆందోళనల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వీటిన వెనక విదేశీ హస్తం ఉందంటూ కథనాలు వెలువడ్డాయి. మరో రెండు నెలల్లో మహిళల టీ20 ప్రపంచకప్ జరగనుంది. అందుకు వేదిక బంగ్లాదేశ్. ఇప్పుడు అక్కడ అల్లర్లు కొనసాగుతూనే ఉండటంపై క్రికెట్ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ప్లేయర్ల భద్రతపై తమకు హామీ ఇవ్వాలని ఆ దేశ ఆర్మీ చీఫ్‌కు బంగ్లా క్రికెట్ బోర్డు విజ్ఞప్తి చేసింది. ఆర్మీ చీఫ్ వాకెర్ ఉజ్ జమాన్‌కు బీసీబీ లేఖ రాసినట్లు కథనాలు వచ్చాయి. అక్టోబరు 3వ తేదీ నుంచి 20 వరకు పొట్టి కప్ జరగనుంది. సెప్టెంబర్ చివరివారంలో వార్మప్ మ్యాచ్‌ల సందడి మొదలుకానుంది. బంగ్లాదేశ్‌లో పరిస్థితులపై ఐసీసీ కూడా నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఒకవేళ అక్కడ వీలుకాకపోతే.. భారత్‌తోపాటు యూఏఈ, శ్రీలంకను ఇతర ఛాయిస్‌గా ఐసీసీ భావిస్తున్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.



# నేత్ర,శరీర అవయవ దానం మీద అవగాహన ముఖ్యం

**- నేత్ర శరీర అవయవ దాతల అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గంజి ఈశ్వర్ లింగం**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్ట్10:** నేత్ర,శరీర అవయవ దానం మీద అవగాహన ముఖ్యమని నేత్ర శరీర అవయవ దాతల అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గంజి ఈశ్వర్ లింగం అన్నారు.భూపాల్ పల్లి జిల్లా కేంద్రం లోని తేజస్విని గాంధీ కాలేజీ లో జిల్లా కన్వీనర్ కామిడి సతీష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా అవగాహన సమావేశం లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ.... మరణానంతరం ప్రతి ఒక్కరూ నేత్ర శరీర అవయవ దానం చేయడానికి అందరూ ముందుకు రావాలని పిల్పునిచ్చారు.ముఖ్యంగా తమ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి తమ మరణానంతరం నేత్ర దేహ అవయవాలను తప్పనిసరిగా దానం చేసే సంకల్పం తీసుకోవాలని అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యమాల గడ్డ అని కాళోజి నారాయణరావు ఆరోజుల్లోనే తన మరణానంతరం తన పార్థివదేహాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా జిల్లా లో వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ.. సామాజిక సేవ సంఘాలు తమ తమ కార్యక్రమాలు చేస్తూనే నేత్ర శరీర దాతల సంఘానికి సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి నేత్ర శరీర అవయవ దానం




పట్ల అవగాహన కల్పిస్తామని తెలిపారు.ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో జిల్లా మండల గ్రామస్థాయిలో తమ తమ సిబ్బందికి వైద్య ఆరోగ్య సలహాలతో పాటు నేత్ర శరీర అవయవ దానంపై అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.తెలంగాణ నేత్ర, శరీర,అవయవ దాతల సంగం రాష్ట్ర కో కన్వీనర్ చల్లా రాం కళ్యాణ్ మాట్లాడుతూ... అవయవ దానాన్ని మించిన దానం లేదని వైద్య విద్యార్థుల పరీక్షల కోసం ప్రతి ఒక్కరూ అవయవ దానం,శరీర దాన కార్యక్రమానికి ముందుకు రావాలని తెలిపారు.అవయవ దానం అనేది ఎంతోమందికి పునర్జన్మ నిస్తుందని వారు తెలిపారు. భూపాల్ పల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి ప్రోగ్రామింగ్ అధికారి ఉమా దేవి మాట్లాడుతూ జిల్లా లో ప్రతీ ఆరోగ్య కేంద్రం లో నేత్ర శరీర అవయవ దానం మీధ అవగాహన కల్పిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ కొండ్రెడ్డీమల్లా రెడ్డి మాట్లాడుతూ... భూపాల్ పల్లి జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది ఈ కార్యక్రమానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నేత్ర,శరీర అవయవ దాన కమిటీలను ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు తీర్మానాలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో ఐన్టియుసి నాయకులు రాజు కుమార్,రాష్ట్ర ఉమ్మడి జిల్లా బాధ్యులు గోల సత్య నారాయణ,డా.ఆడేపు రాజేంద్ర ప్రసాద్,రాజ మౌళి, రవి వర్మ,గోవర్ధన్,ఉపేందర్ రెడ్డి,మండల రవీందర్ రెడ్డి,బిల్లా రాజి రెడ్డి,రాజు,కొలుగూరి సంజీవ రావు,చంద్ర మౌళి,పద్మ,వెంకన్న,బండ సాయి రెడ్డి,జన విజ్ఞాన వేదిక నుండి సాంబయ్య,ఉద్యోగులు, ఉపాద్యాయ,సింగరేణి కార్మికులు విద్యార్థులు అనేకమంది పాల్గొన్నారు.గొల్ల బుద్ధారం ప్రధానోపాధ్యాయులు మండల రవీందర్ రెడ్డి,బిల్లా రాజి రెడ్డి,సంజీవ రావు లు కాకతీయ మెడికల్ కళాశాలకు తమ అంగీకార పత్రాలు అందజేశారు.

# ప్రజా పాలనలో ప్రజా వైద్యం ఆగమగోచరం

**- విష జ్వరాలతో కిక్కిర్సిన ఆసుపత్రి**

**- కంటికి కనిపించని ప్రభుత్వ వైద్యులు**

**తొలి అక్షరం/తిరుమలయపాలెం,ఆగస్ట్10:** ప్రజా పాలనలో ప్రజా వైద్యం ఆగమ గోచరంగా ఉంది. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వైద్య విధాన పరిషత్ ఆరోగ్య కేంద్రంలో 11గంటల వరకు ఒక వైద్యుడు కూడా విధులకు హాజరు కాకుండా విష జ్వరాలతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు వందల సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటే వైద్యులు మాత్రం నిర్లక్ష్యంగా వారి సొంత ఆస్పత్రులలో విధులు నిర్వహించుకుంటూ ప్రభుత్వ వైద్యులుగా లబ్ధి పొందుతున్నారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే చెప్తున్న విషయం ప్రజా పాలనలో ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని తెలుపుతున్న విషయం తెలిసిందే. ఇటీవల తిరుమలాయపాలెం వైద్యశాలను పాలేరు ఎమ్మెల్యే రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రిని సందర్శించి నిర్లక్ష్య



వైద్యులపై ఆగ్ర వ్యక్తం చేశారు. అయినప్పటికీ వైద్యులు తమ కర్తవ్యం నిర్వహించకుండా విధులకు డుమ్మా కొడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి తీరు అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అనే విధంగా తయారయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఓపి రిసిప్ట్ చింపడం తప్ప ప్రైవేట్ ఆస్పత్రి మీద ఉన్న తీపి ప్రభుత్వ ఆసుపత్రుల పై లేకపోవడం గమనార్హం.విధులు నిర్వహించాల్సిన ప్రభుత్వ వైద్యులు తిరుమలయపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ప్రతిరోజు డ్యూటీకి రాకపోవడంతో రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు.శనివారం ఉదయం ఆస్పత్రిలో 14 మంది డాక్టర్లు పనిచేస్తుండగా ఇద్దరు డాక్టర్లు మాత్రమే విధులకు హాజరయ్యారు.మిగతావారు ఏమయ్యారు అనే విషయం ఎవరికీ తెలియదు.రోగులకు సరైన వైద్య సేవలు అందించకపోవడం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు సుమారు 300 మంది వరకు ఔట్ పేషెంట్లు వస్తుంటారు.కాగా ఇద్దరు వైద్యులు మాత్రమే ఉన్నారు. ఆస్పత్రి సూప రింటెండెంట్ (జనరల్ సర్జన్),డాక్టర్ (పిల్లలు వైద్యులు) మాత్రమే రోగులకు అందుబాటులో ఉంటున్నారు. రోగుల తాకిడి ఎక్కువగా ఉండడంతో సేవలు అందించడంలో జాప్యమవుతోందని విధుల్లో ఉన్న డాక్టర్లు తెలిపారు. ఆస్పత్రికి సరిపడా వైద్యులనుఉన్నా వైద్యం చేసేవారు లేక రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు వందల మంది రోగులు ఆస్పత్రికి వస్తుంటారు.ఆస్పత్రి పనితీరుపై ఇప్పటికే అనేక ఫిర్యాదులు వచ్చాయి.విధులకు గయాజరైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి స్థానిక ప్రజలు వివిధ పార్టీ నాయకులు కోరుతున్నారు.

# ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలనకు కృషి

**- ఫైలేరియా రహితంగా తెలంగాణ అభివృద్ధి**

**- కేంద్రమంత్రితో వర్చువల్ మీటింగ్‌లో దామోదర**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 10:** అసలే వర్షాకాలం కావడంతో రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. వ్యాధుల నివారణపై చర్చించడానికి కేంద్ర మంత్రితో రాష్ట్ర మంత్రి వర్చువల్‌గా సమావేశం అయ్యారు. ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ ఈ సందర్భంగా పేర్కొన్నారు. జాతీయ ఫైలేరియా, నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ అధ్యక్షతన నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో దామోదర్ శనివారం పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని అంబేడ్కర్



సచివాలయంలోని తన కార్యాలయం నుంచి దామోదర్ ఇందులో పాల్గొన్నారు. వీటి నిర్మూలన కోసం సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాలలో 14 ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.తెలంగాణలో ఫైలేరియా, నులిపురుగుల నివారణకు చేపడుతున్న చర్యలను దామోదర్.. కేంద్రమంత్రికి వివరించారు. సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాలో 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రజలకు బోదకాలు వ్యాధి, నులిపురుగుల నివారణకు ఆగస్టు 10 నుంచి మందులుపంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఇందుకుగానూ 2,600 మంది సిబ్బందికి శిక్షణ ఇచ్చి ఇందులో భాగస్వామ్యం చేశామన్నారు. అలాగే 2,522 మంది డ్రగ్ అడ్మినిస్ట్రేటర్లు క్షేత్రస్థాయిలో సేవలందిస్తారని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా నివారణకు చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహనపత్రాలను, బ్రోచర్లను ఆయన ఆవిష్కరించారు. తెలంగాణను ఫైలేరియా నిర్మూలన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. వర్చువల్‌గా జరిగిన ఈ కార్యక్రమంలో బిహార్, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, తెలంగాణ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రులు పాల్గొనగా.. తెలంగాణ నుంచి ప్రభుత్వ కార్యదర్శి డా. క్రిస్టినా ఉన్నారు.

# గ్రామ పంచాయతీలు,సర్పంచ్‌ల వ్యవస్థ బలోపేతం

**- కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: పవన్ కళ్యాణ్**

**తొలి అక్షరం/అమరావతి,ఆగస్టు 10:** గ్రామ పంచాయతీలు , సర్పంచ్‌ల వ్యవస్థ బలోపేతానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కీలకమైన గ్రామీణ వ్యవస్థకు జీవం పోయాలన్నదే తమ తపన అని డిప్యూటి సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఆర్థికంగా గ్రామ పంచాయతీలను పరిపుష్టంగా చేయాలనే సంకల్పంతోనే గ్రామ సభల నిర్వ హణ, జల్‌జీవన్‌మిషన్ నిధుల వ్యయంపై పల్స్ సర్వే, స్వాతంత్య, గణతంత్ర వేడుకల నిర్వహణకు పంచాయతీలకు నిధుల పెంపు నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు కోసం గ్రామ సభలను రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేసారి నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. జాతీయ మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో ఏ పనులు చేయాలి? దేనికి ప్రాధాన్యం ఇవ్వాలి? ఎలాంటి పనులకు ఆమోదం తెలపాలి? అనే విషయాలనే గ్రామసభల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటారన్నారు. ఉపాధి నిధులతో కొత్తకళ తీసుకురావడం, ఆయా గ్రామాల్లో ఉన్న సౌకర్యాల కల్పన, మౌలిక వసతుల పెంపు వంటి విషయాను గ్రామసభల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటారని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. గ్రామసభల్లో ఆయా గ్రామాలకు ఏయే పనులు అవసరమో గుర్తించి వాటిని వెంటనే ఉపాధి పథకంలో చేపట్టేలా చొరవ తీసుకుంటామన్నారు. జల్‌జీవన్‌మిషన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందనిగత ఐదేళ్లలో జల్‌జీవన్‌మిషన్ పథకంలో రూ.4వేలకోట్లు ఖర్చు పెట్టినట్లు అధికారులు చెబుతున్నారని, అయితే వాటి ప్రతిఫలాలు మాత్రం క్షేత్రస్థాయిలో అందినట్లు దాఖలాల్లేవన్నారు. రాష్ట్ర మంతా జరిగే ఈ సర్వేలో వెలుగుచూసేఅంశాలను ప్రజల ముందు పెట్టి ,జల్‌జీవన్‌మిషన్ నిధులను ,పథకాన్ని సమర్ధంగా ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై నిర్ణయం తీసుకుంటామన్నారు. గ్రామ సర్పంచ్‌ల ఆత్మగౌరవం తగ్గకుండా చూస్తామని, దేశం కోసంపనిచేస్తున్న సైనికులు, పారిశుద్ధ్యకార్మికులు సత్కరించుకునేలా కార్యక్రమాలను నిర్వహించాలనిసర్పంచ్‌లను కోరుతున్నట్లు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను డిస్కమ్‌లకు తీసుకోవడంతో పంచాయతీల ఆర్థిక పరిపుష్టి కోల్పోయాయన్నారు.కనీసం బ్లీచింగ్ పౌడర్‌కొనడానికి కూడా డబ్బులులేవని సర్పంచ్‌లు పలుమార్లు తమ వద్ద ఆవేధన వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. స్థానిక సంస్థలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచి గ్రామీణప్రాంతాల సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని తమ కూటమి ప్రభుత్వం బలంగా భావిస్తోందని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.




# నా కోచింగ్ కెరీర్‌లో అదే ఘోర పరాభవం: ద్రవిడ్



టీమిండియా విజయవంతమైన కోచ్‌లలో ఒకడిగా గుర్తింపు పొందాడు మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్. టీ20 ప్రపంచకప్-2021 తర్వాత రవిశాస్త్రి స్థానంలో హెడ్‌కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన ఈ కర్ణాటక లెజెండ్ మార్గదర్శనంలో.. టీమిండియా అన్ని ఫార్మాట్లలో నంబర్ వన్‌గా ఎదిగింది. ద్వైపాక్షిక సిరీస్‌లలో వరుస విజయాలతో విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. అయితే, టీ20 ప్రపంచకప్-2022(సెమీస్), ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్- 2021-23, వన్డే వరల్డ్‌కప్-2023(ఫైనల్) టోర్నీలో మాత్రం టైటిల్ గెలవలేకపోయింది. ఈ క్రమంలో ఒక సందర్భంలో ద్రవిడ్‌ను వెంటనే కోచ్‌గా తొలగించాలనే డిమాండ్లూ వచ్చాయి. అయితే, బీసీసీఐ మాత్రం అతడిపై నమ్మకం ఉంచింది. వరల్డ్‌కప్-2023 తర్వాత అతడి పదవీకాలం ముగిసినా.. టీ20 ప్రపంచకప్-2024 వరకు కోచ్‌గా కొనసాగాలని కోరింది. ఇందుకు అంగీకరించిన ద్రవిడ్‌కు ఘనమైన వీడ్కోలు లభించింది. ప్రపంచకప్-2024లో రోహిత్ శర్మ కెప్టెన్సీలోని భారత జట్టు చాంపియన్‌గా అవతరించింది. తద్వారా దాదాపు పదకొండేళ్ల విరామం తర్వాత మరోసారి భారత్‌కు ఐసీసీ టైటిల్ దక్కింది. అయితే, సొంతగడ్డపై వన్డే వరల్డ్‌కప్ ఓడిపోవడం మాత్రం ద్రవిడ్ కెరీర్‌లోని చేదు అనుభవం అని చెప్పవచ్చు. అయితే, రాహుల్ ద్రవిడ్ మాత్రం అన్నింటికంటే సౌతాఫ్రికా గడ్డ మీద ఓటమే.. తన కోచింగ్ కెరీర్‌లో ఎదురైన ఘోర పరాభవం అంటున్నాడు. ప్రొటిస్ జట్టును తమ సొంతదేశంలో ఓడించే అవకాశం చేజారడం ఎన్నటికీ మర్చిపోలేనన్నాడు. చిరస్మరణీయ విజయం సాధించే క్రమంలో జరిగిన పొరపాట్ల వల్ల భారీ మూల్యమే చెల్లించామని పేర్కొన్నాడు. ఈ మేరకు.. "నా క్రికెట్ కోచింగ్ కోరీర్‌లో అన్నింటికంటే ఘోర పరాభవం.. సౌతాఫ్రికా గడ్డపై టెస్టు సిరీస్ గెలవలేకపోవడం. సెంచూరియన్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో మేము విజయం సాధించాం. అదే జోరులో రెండో టెస్టును ఘనంగా ఆరంభించాం. కానీ సౌతాఫ్రికా అనూహ్య రీతిలో తిరిగి పుంజుకుని గెలుపును లాగేసుకుంది. మూడో టెస్టులోనూ అదే ఫలితం పునరావృతం చేసింది. మా జట్టులోని కొందరు సీనియర్లు అప్పుడు అందుబాటులో లేరు. రోహిత్ శర్మ కూడా గాయపడ్డాడు. అయినా.. రెండు, మూడో టెస్టుల్లో విజయానికి చేరువగా వచ్చాం. కానీ లక్ష్యాన్ని చేరుకోలేకపోయాం. అయితే, ఈ సిరీస్ ద్వారా ఎన్నో పాఠాలు నేర్చుకున్నాం. కోచ్‌గా ఎలా నన్ను నేను సంభాళించుకోవాలో తెలుసుకున్నా. అన్ని మ్యాచ్‌లు మనమే గెలవలేం. ఒక్కోసారి ఓటమే మనకు ఎంతో నేర్పిస్తుంది" అని రాహుల్ ద్రవిడ్ 2021-22 సిరీస్ నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నాడు. స్టార్ స్పోర్ట్స్ షోలో ఈ వ్యాఖ్యలు చేశాడు. కాగా ద్రవిడ్ స్థానంలో టీమిండియా హెడ్‌కోచ్‌గా గౌతం గంభీర్ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇక గౌతీ హయాంలో తొలిసారిగా శ్రీలంక పర్యటనకు వెళ్లిన టీమిండియా టీ20 సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. అయితే, వన్డే సిరీస్‌లో మాత్రం 0-2తో ఆతిథ్య లంక జట్టు చేతిలో ఓటమిని చవిచూసింది. 27 ఏళ్ల తర్వాత తొలిసారి శ్రీలంకకు వన్డే సిరీస్‌ను సమర్పించుకుంది.

# 10 గంటల్లో 4.5 కిలోలు తగ్గిన అమన్ సెహ్రావత్..



కాంస్య పతక పోటీకి ముందు అమన్ సెహ్రావత్ బరువు కూడా వినేష్ ఫోగట్ లాగా చాలా ఎక్కువగా ఉంది. 57 కేజీల వెయిట్ విభాగంలో పోటీపడిన అమన్ సెమీఫైనల్‌లో ఓడిపోయినప్పుడు 4.5 కేజీల అధిక బరువుతో ఉన్నాడు.అంటే, అతను సరిగ్గా 61.5 కిలోల బరువుతో ఉన్నాడు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో పురుషుల 57 కిలోల బరువు విభాగంలో భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్ కాంస్య పతకాన్ని సాధించి సరికొత్త చరిత్ర సృష్టించాడు. అమన్ సెహ్రావత్ కేవలం 21 సంవత్సరాల 24 రోజుల వయస్సులో ఒలింపిక్స్‌లో వ్యక్తిగత పతకాన్ని గెలుచుకున్న భారతదేశపు అతి పిన్న వయస్కుడైన అథ్లెట్‌గా నిలిచాడు. గతంలో ఈ రికార్డు పీవీ సింధు పేరిట ఉండేది. కాంస్య పతక పోరులో, అమన్ తన తొలి ఒలింపిక్స్‌లో ప్యూర్టో రికో రెజ్లర్‌ను 13-5తో ఏకపక్షంగా ఓడించి పతకాన్ని గెలుచుకున్నాడు. అయితే, అమన్‌కు ఈ పతకం రావడం వెనుక కథనం చాలా ఉత్కంఠ రేపుతోంది.నిజానికి కాంస్య పతకానికి ముందు అమన్ సెహ్రావత్ బరువు కూడా వినేష్ ఫోగట్ లాగానే చాలా ఎక్కువగా ఉంది. 57 కేజీల వెయిట్ కేటగిరీలో పోటీపడిన అమన్ సెమీ ఫైనల్లో ఓడిపోయినప్పుడు 4.5 కేజీల అధిక బరువుతో ఉన్నాడు. అంటే అతను సరిగ్గా 61.5 కిలోల బరువుతో ఉన్నాడు.దీంతో అమన్‌కు కాంస్య పతకం దక్కడం అనుమానంగా మారింది. అయితే, కేవలం 10 గంటల్లోనే అమన్ 4.5 కిలోల బరువు తగ్గాడు. జగ్మందర్ సింగ్, వీరేంద్ర దహియా శిక్షణ పొందిన ఆరుగురు సభ్యుల రెజ్లింగ్ జట్టు అమన్ బరువును 57 కిలోలకు తగ్గించగలిగింది. ఐతే కేవలం 10 గంటల్లోనే అమన్ 4.5 కిలోల బరువు ఎలా తగ్గాడోనని అంతా తెలుసుకోవాలని కోరుకుంటున్నారు. ముందుగా అమన్ సెహ్రావత్‌కు గంటన్నర మ్యాట్ సెషన్ ఇచ్చారు. ఇందులో నిలబడి కుస్తీ పట్టాలని సూచించారు. ఆ తర్వాత అమన్ సెహ్రావత్‌కు గంటపాటు వేడినీటి స్నానం చేశాడు. మధ్యాహ్నం 12 గంటల తర్వాత, వ్యాయామశాలలో ఒక గంట ట్రెడ్‌మిల్‌పై కసరత్తులు చేశారు. ఆ తర్వాత 30 నిమిషాల పాటు విశ్రాంతి ఇస్తారు. ఆ తర్వాత, అమన్‌కు మసాజ్, లైట్ జాగింగ్, అతని బరువు తగ్గించడానికి 15 నిమిషాల రన్నింగ్ సెషన్ ఇచ్చారు. అంతటితో ఆగకుండా ఒక్కరాత్రిలో పోరాడిన అమన్ బరువు తెల్లవారుజామున 4.30 నాటికి 56.9 కిలోలుగా మారింది. అంటే నిర్దేశించిన పరిమితి కంటే 100 గ్రాములు తక్కువగా చేసుకున్నాడు. అమన్ సెహ్రావత్ 10 గంటల్లో 4.5 కిలోల బరువు తగ్గాడు. ఎందుకంటే, భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫోగట్ అధిక బరువు కారణంగా అనర్హుడని మనందరికీ తెలుసు. వినేష్ 50 కిలోల ఈవెంట్‌లో ఫైనల్‌కు చేరి కనీసం రజత పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. కానీ, ఫైనల్స్‌కు ముందు, అతను నిర్దేశించిన పరిమితి కంటే 100 గ్రాముల బరువు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడంతో అతను పోటీ నుంచి అనర్హుడయ్యాడు. ప్రస్తుతం వినేష్ కేసు సీఏఎస్‌లో నడుస్తుండగా త్వరలోనే నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.

# వినేశ్ ఫొగాట్ సిల్వర్ మెడల్‌పై ముగిసిన వాదనలు



పారిస్: విశ్వ క్రీడల్లో భారత్కు ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించిన అంశం వినేష్ ఫొగాట్ డిస్ క్వాలిఫికేషన్. పారిస్ ఒలింపిక్స్ లో పతకం సాధించి రిటైర్మెంట్ ప్రకటించాలని భావించిన భారత స్టార్ రెజ్లర్ వినేష్ ఫొగాట్ 100 గ్రాముల బరువు అధికంగా ఉన్న కారణంగా ఆమెను ఫైనల్ ఆడనివ్వలేదు. అయితే జరిగిన అన్యాయంపై వినేష్ ఫొగాట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (CAS)కు అప్పీల్ చేసుకోవడం తెలిసిందే. సీఏఎస్ లో భారత రెజ్లర్ వినేష్ ఫొగాట్ తరఫున వాదనలు ముగిశాయి. వినేష్ అప్పీల్ స్వీకరించిన సీఏఎస్ శనివారం రాత్రి పారిస్ కాలమానం ప్రకారం సాయంత్రం 6 గంటలలోపు తుది తీర్పు వెల్లడించనుంది. భారత కాలమానం ప్రకారం శనివారం రాత్రి 9:30 గంటలకు వినేష్ ఫొగాట్ సిల్వర్ మెడల్ పై తుది నిర్ణయం వెల్లడించనున్నారు. వినేశ్ ఫోగాట్పై ఒలింపిక్స్ ఫైనల్ ఆడకుండా అనర్హతా వేటు వేయడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ నిబంధనలతో ఒలింపిక్ కమిటీ తీసుకన్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ని వినేష్ ఫొగాట్ ఆశ్రయించారు. ఈ కేసులో ఇండియన్ ఒలింపిక్స్ అసోసియేషన్ తరఫున సీనియర్ లాయర్ హరీశ్ సాల్వే వాదనలు వినిపించారు. ఒకప్పుడు సొలిసిటర్ జనరల్గా సేవలు అందించిన సుదీర్ఘ అనుభవం హరీశ్ సాల్వే సొంతం. దీనిపై కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ లో విచారణ జరిగింది. ఇరువైపులా వాదనలు ముగిశాయి. తాను నిబంధనల ప్రకారం సెమీఫైనల్ సైతం నెగ్గి ఫైనల్లోకి ప్రవేశించింది. కనుక ఆ విషయాన్ని పరిగణించి తనకు సిల్వర్ మెడల్ రావాలని వినేష్ ఫొగాట్ కోరారు. శక్తివంచన లేకుండా భారత్ కు స్వర్ణం అందించాలని యత్నించిన వినేశ్ షోగాట్ ను ఫైనల్ నుంచి డిస్ క్వాలిఫై చేయడంతో ఈ నిర్ణయాన్ని జీర్ణించుకోలేక రెజ్లింగ్ నుంచి తప్పుకున్నారు. అమ్మా రెజ్లింగ్ గెలిచింది, నేను ఓడిపోయాను. పతకం తేలేకపోయాను. నన్ను క్షమించు అంటూ భావోద్వేగంతో రెజ్లింగ్ కు రిటైర్మెంట్ ప్రకటించారు.

# ఢిల్లీ ఎయిర్ పోర్టులో భారత హాకీ జట్టుకు ఘన స్వాగతం

పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్న భారత పురుషుల హాకీ జట్టు శనివారం స్వదేశానికి తిరిగి వచ్చింది. ఢిల్లీ విమానాశ్రయంలో భారత ఆటగాళ్లకు డప్పు వాయిద్యాలతో, పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. వేసి ఉదయం నుంచి భారత ఆటగాళ్ల కోసం విమానాశ్రయం లోపల అభిమానులు భారీ సంఖ్యలు వేచి ఉన్నారు. ఆటగాళ్లు ఎయిర్ పోర్ట్ నుంచి బయటకు భారత ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. ఇదిలా ఉంటే.. పారిస్ ఒలింపిక్స్ నుంచి ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత భారత హాకీ జట్టు ఆటగాళు ఢిల్లీ విమానాశ్రయం వెలుపల సంబరాలు చేసుకున్నారు. డప్పు చప్పుళ్లకు అనుగుణంగా స్టెప్పులు వేస్తూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా హాకీ ఇండియా జనరల్ సెక్రటరీ భోళనాథ్ సింగ్ మాట్లాడుతూ.. పారిస్ ఒలింపిక్స్ ముగింపు కార్యక్రమంలో జెండా బేరర్‌గా పీఆర్ శ్రీజేష్ ఎంపిక కావడం గురించి మాట్లాడారు. పిఆర్ శ్రీజేష్ ఒలింపిక్స్ ముగింపు కార్యక్రమంలో పతాకధారిగా అర్హుడని తెలిపారు. భారత ప్రభుత్వం, భారత ఒలింపిక్ కమిటీ అతనికి ఈ అవకాశాన్ని కల్పించినందుకు హాకీ ఇండియా తరుపున ధన్యవాదాలు తెలిపారు. వరుసగా రెండు పతకాలు సాధించడం ఒక గొప్ప విజయం అని అన్నారు. తమ లక్ష్యం ఫైనల్ ఆడటం, కానీ అమిత్ రోహిదాస్‌ను సిట్ అవుట్ చేయడంలో రిఫరీ చేసిన పొరపాటు కారణంగా తాము ఓడిపోయామన్నారు. అందుకే తాము కాంస్య పతకంతో ఇక్కడకు వచ్చాము. లేకుంటే పతకం రంగు మారి ఉండేదని పేర్కొన్నారు. టోక్యో ఒలింపిక్స్ 2020లో భారత హాకీ జట్టు పతకాన్ని సాధించిన సంగతి తెలిసిందే.. మన్‌ప్రీత్ సింగ్ నాయకత్వంలో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. పారిస్‌లో కూడా భారత్ కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. కాంస్య పతక పోరులో భారత్ 2-1తో స్పెయిన్‌ను ఓడించింది. అంతకుముందు సెమీస్‌లో జర్మనీ చేతిలో భారత్ 3-2 తేడాతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. 1980లో మాస్కో ఒలింపిక్స్ తర్వాత హాకీలో భారత్ స్వర్ణం సాధించలేదు. హాకీలో భారత్ ఇప్పటి వరకు ఎనిమిది స్వర్ణాలు, ఒక రజతం, నాలుగు కాంస్య పతకాలతో మొత్తం 13 పతకాలు సాధించింది. భారత పురుషుల హాకీ జట్టు 52 ఏళ్ల తర్వాత వరుసగా రెండు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించింది. ఇంతకు ముందు 1968, 1972లో పతకాలు సాధిచింది.



# క్వార్టర్ ఫైనల్‌లో రితికా ఓటమి..

పారిస్ 2024 ఒలింపిక్స్‌లో మహిళల 76 కేజీల ఫ్రీస్టైల్ రెజ్లింగ్ ఈవెంట్‌లో శనివారం జరిగిన క్వార్టర్‌ఫైనల్‌లో రీతికా హుడా ఓటమి పాలైంది. 1-1తో కిర్గిస్థాన్‌కు చెందిన టాప్-సీడ్ ఐపెరి మెడెట్ కైజీ చేతిలో ఓడిపోయింది. కైజీ ఫైనల్‌కు చేరితే.. రిపేచేజ్ రౌండ్‌లో రీతికా కాంస్య పతకాన్ని సాధించే అవకాశం ఉంది. అంతకుముందు రీతికా 12-2 టెక్నికల్ ఆధిక్యతతో హంగరీకి చెందిన బెర్నాడెట్ నాగిపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్ చేరింది. ఈ క్రమంలో.. ఓటమి పాలవ్వడంతో కాంస్య పతకం పైనే ఆశలు ఉన్నాయి.క్వార్టర్ ఫైనల్‌లో కిర్గిజ్‌స్థాన్‌కు చెందిన ఐపెరి మెటెట్‌తో మొదట డ్రా అయింది. ఆ తర్వాత రితికా చివరి పాయింట్‌ను కోల్పోయింది. ప్రారంభంలో ఒక పాయింట్ ఆధిక్యాన్ని పొందగలిగిన రితికా.. రెండో భాగంలో గట్టిపోటీ ఇచ్చింది. మ్యాచ్‌కి చివరి పాయింట్‌గా రుజువైన 'పాసివిటీ (ఓవర్ డిఫెన్సివ్ యాటిట్యూడ్)' కారణంగా రితికా పాయింట్ కోల్పోయింది. 21 ఏళ్ల రితికా మొదటిసారి ఒలింపిక్స్?లో ఆడుతుంది. ఈ వెయిట్ కేటగిరీలో ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన భారత దేశానికి చెందిన తొలి రెజ్లర్‌గా రితిక రికార్డులకెక్కింది. కాగా.. ఈ ఒలింపిక్స్‌లో రెజ్లింగ్ నిబంధనలు భారత్ స్వర్ణ పతక ఆశలకు పెద్ద దెబ్బ తీశాయి.



రితికా కంటే ముందు వినేష్ ఫోగట్ కూడా పతకం సాధించలేకపోయింది. ఆమె బరువు కేవలం 100 గ్రాములు ఎక్కువ ఉన్న కారణం వల్ల ఫైనల్ ఆడలేకపోయింది. నిబంధనల ఆధారంగా ఆమెను అనర్హులుగా ప్రకటించారు. రితికా రోహ్‌తక్‌లోని ఖడ్కడ గ్రామంలో భారతీయ నావికాదళానికి చెందిన అధికారి. ఆమె ఇండియన్ నేవీలో అధికారి, చీఫ్ పీటీ ఆఫీసర్‌గా పనిచేసింది. 2022లో జరిగిన ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో 72 కిలోల విభాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఆ తరువాత.. టిరానాలో 2023లో జరిగిన అండర్-23 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని గెలుచుకుంది. 2024లోనే ఆసియా ఛాంపియన్‌షిప్‌లో 72 కేజీల విభాగంలో రితికా కాంస్య పతకం సాధించింది.

# మూడు ఫార్మాట్లకు ఆడుతా.. తొలి అడుగు వేస్తున్నా



టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తొలి సిరీస్‌లోనూ హిట్ కొట్టాడు. శ్రీలంక గడ్డపై 3-0తో భారత్‌కు పొట్టి సిరీస్ అందించిన ఉత్సాహంలో ఉన్న సూర్య టెస్టు క్రికెట్‌పై మనసు పెడుతున్నాడు. త్వరలో జరుగబోయే బుచ్చిబాబు టోర్నమెంట్ లో మహారాష్ట్ర తరఫున మిస్టర్ 360 బరిలోకి దిగనున్నాడు.



# అభిమానులకు థాంక్స్ చెప్పిన మహేశ్ బాబు

తన అభిమానులను ఉద్దేశించి నటుడు మహేశ్‌బాబు ఆసక్తికర పోస్ట్ పెట్టారు. శుక్రవారం తన పుట్టినరోజుని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ఆయన థాంక్యూ చెప్పారు. 'నిన్న నా పుట్టినరోజు సందర్భంగా మీరు పంపించిన సందేశాలు, చూపించిన ప్రేమాభిమానాలు చూసి ఆనందంతో ఉప్పొంగిపోయా. మీరందరూ ఈ స్పెషల్ డేని నాకు మరింత ప్రత్యేకంగా మారేలా చేశారు. ప్రతి ఏడాది మీరు నాపై చూపిస్తోన్న ప్రేమ, మద్దతుకు ధన్యవాదాలు. లవ్ యూ' అని ఆయన ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'లవ్ యూ అన్నా' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మహేశ్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఆయన అభిమానులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారీ కటౌట్లు ఏర్పాటుచేసి కేకులు కట్ చేసి తమ ప్రేమను చాటుకున్నారు. మరోవైపు, మహేశ్ నటించిన 'మురారి' మూవీ రీ రిలీజ్ అయ్యింది. ఈసందర్భంగా ఆయా థియేటర్ల వద్ద సినీప్రియుల సందడి కనిపించింది. ఇక, సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది ఆరంభంలో 'గుంటూరుకారం'తో ప్రేక్షకులకు వినోదాన్ని అందించారు మహేశ్. ప్రస్తుతం ఆయన తన తదుపరి ప్రాజెక్ట్ కోసం సన్నద్ధమవుతున్నారు. రాజమౌళి దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. మహేశ్ 29వ చిత్రమిది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించ బోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించను న్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దీనికి 'మహా రాజ్'అనే టైటిల్‌నుఅనుకుంటున్నట్లుటాక్.వెండితెరపైసరికొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారు.

# కెరీర్ చివరి దశలో ఉన్నా: అమీర్ ఖాన్



లాపతా లేడీస్' చిత్రాన్ని శుక్రవారం సాయంత్రం సుప్రీంకోర్టులో ప్రదర్శించారు. ఈ సినిమాను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్‌తో పాటు న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులు ఇతర రిజిస్ట్రీ అధికారులు వీక్షించారు. వారితోపాటు దర్శకురాలు కిరణ్‌రావు, నిర్మాత అమిర్‌ఖాన్ పాల్గొన్నారు. ఈ చిత్రం గురించి ఆసక్తికర విషయాలు చెప్పారు. 'కరోనా సమయంలో షూటింగ్స్ లేక ఇంట్లో ఉన్నప్పుడు నాకొక ఆలోచన వచ్చింది. అప్పుడు నా వయసు 56 ఏళ్లు. కెరీర్ పరంగా చివరిదశ అనిపించింది. మహా అయితే ఇంకో 15 సంవత్సరాలు పని చేస్తా. 70 ఏళ్ల తర్వాత నా లైఫ్ ఎలా ఉంటుందో ఎవరు చెప్పగలరు. ఇన్నేళ్ల కెరీర్‌లో నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఈ దేశం, సమాజం, పరిశ్రమ నాకెంతో ఇచ్చింది. దానిని తిరిగి ఇవ్వాలనుకున్నా. ఒక నటుడిగా ఏడాదికొక సినిమా మాత్రమే చేయగలను. కానీ, ఒక నిర్మాతగా గొప్ప కథలను ప్రేక్షకులకు అందించాలనుకున్నా. అలా నూతన దర్శకులు, రచయితలు, నటీనటులకు అవకాశం ఇవ్వాలనిపించింది. అందుకు నేను వేసిన తొలి అడుగు 'లాపతా లేడీస్'. ఇలాంటి టాలెంట్‌ను నేను ప్రోత్సహించాలనుకుంటున్నా. ఏడాదిలో ఐదారు చిత్రాలు నిర్మించాలనుకుంటున్నా. ఆ రకంగా ఇలాంటి అద్భుతమైన సినిమాలను సమాజానికి అందించవచ్చని ఆమిర్‌ఖాన్ అన్నారు.కిరణ్‌రావు మాట్లాడుతూ 'ఈ సినిమా అంత సులభంగా పూర్తి కాలేదు. ప్రేక్షకులు దీనిపై ఆదరణ చూపిస్తారా లేదా అనే విషయంలో తొలుత మాకు ఎలాంటి క్లారిటీ లేదు. ఎందుకంటే సినిమా, దానికి సంబంధించిన బిజినెస్ ఎంతో మారింది. ఇందులో స్టార్ హీరోలు, గ్లామర్ రోల్స్ లేవు కాబట్టి దీనిని డైరెక్ట్ ఓటీటీలోనే విడుదల చేయమని చాలామంది ఆమిర్‌కు సలహా ఇచ్చారు. ఎవరు ఎన్ని చెప్పినా మేము దీనిని థియేటర్‌లోనే రిలీజ్ చేసినందుకు ఆనందంగా అనిపించింది. ప్రేక్షకులు మాపై విశేష ఆదరణ చూపించారని అన్నారు. కిరణ్‌రావ్ దర్శకత్వంలో ఆమిర్ ఖాన్ తన సొంత బ్యానర్‌పై తెరకెక్కించిన సినిమా ఇది. 2001లో గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువ వధువులు రైలు ప్రయాణంలో తప్పిపోయిన సంఘటనను ఇతివృత్తంగా దీన్ని తెరకెక్కించారు. లింగ సమానత్వాన్ని చాటిచెప్పే ఈ కామెడీ డ్రామా ఇది. ఈ ఏడాది మార్చిలో విడుదలై సినీ ప్రముఖులు, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైనా ఓటీటీలో దీనికి మంచి ఆదరణ లభిస్తోంది. అంతేకాకుండా విడుదలకు ముందుగానే సెప్టెంబరు 8న ఈ సినిమాను ప్రతిష్ఠాత్మక టోరంటో ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (టీఐఎఫ్ఎఫ్) వేడుకలో ప్రదర్శించారు.

# బాలకృష్ణ అన్‌స్టాపబుల్‌లో చిరంజీవి



బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న టాక్ షో 'అన్‌స్టాపబుల్'. ఇప్పటికే మూడు సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో కొత్త సీజన్ కోసం సిద్ధమవుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు కూడా పూర్తయ్యాయి. కొత్త సీజన్ సరికొత్త సర్‌ప్రైజ్‌లతో సిద్ధమవుతోంది. ఇప్పటికే చిత్ర పరిశ్రమలోని కథానాయకులు, దర్శకులు, ఇతర ప్రముఖులతో సందడి చేసిన ఈ షో ఇప్పుడు మరింత జోష్‌తో సాగనుంది. ఈసారి ముఖ్య అతిథిగా అగ్ర కథానాయకుడు చిరంజీవి రాబోతున్నారు. అధికారికంగా ప్రకటన వెలువడటమే తరువాయి. చిరు పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన వెలువడవచ్చని టాక్ వినిపిస్తోంది. తెలుగు చిత్ర పరిశ్రమలో చిరంజీవి, బాలకృష్ణలది ప్రత్యేక స్థానం. మాస్ హీరోలుగా వాళ్లకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి స్టార్‌లు ఒకే వేదికపై కనిపిస్తే, అభిమానులకు అంతకుమించిన వినోదం ఏముంటుంది. చిరుతో పాటు, మరో అగ్ర కథానాయకుడు నాగార్జున కూడా ఈ సారి పాల్గొంటారని తెలుస్తోంది. వీళ్లతో పాటు, మరికొన్ని సర్‌ప్రైజ్ ఉంటాయని తెలుస్తుంది. దీనిపై 'ఆహా' నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# గ్లామర్ డోస్ పెంచిన ఐశ్వర్య



దక్షిణ భారత చిత్రపరిశ్రమలో ప్రతి ఒక్కరికీ బాగా పరిచయమున్న హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ .కెరీర్ ఆరంభంలో హోమ్లీ గర్ల్‌గా ముద్ర వేసుకున్న ఈమె.. ఇపుడు గ్లామర్ డోస్ పెంచి ప్రతి ఒక్కరినీ ఆశ్చపరుస్తున్నారు. పా. రంజిత్ దర్శకత్వంలో 2011లో వచ్చిన 'అట్టకత్తి' సినిమాలో ఒక మంచి పాత్ర ద్వారా ఐశ్వర్య రాజేష్ వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'పుత్తగం' సినిమాలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. 'రమ్మి' సినిమాలో విజయ్ సేతుపతి సరసన నటించారు. అయితే, 'కాక్కాము÷–టటై' సినిమా ఆమె సినీ కెరీర్‌కు ఓ టర్నింగ్ పాయింట్‌లా నిలిచింది. ఫలితంగా కోలీవుడ్ సరిహద్దులను దాటి తెలుగు, మలయాళ భాషల్లో కూడా వరుస అవకాశాలను సొంతం చేసుకుంటున్నారు. మధ్య లేడీ ఓరియంటెడ్ పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. 'ఫర్హానా'లో ఆమె ఒక ముస్లిం గృహిణిగా, ఇద్దరు పిల్లల తల్లిగా పోషించిన పాత్రకు ప్రశంసలు వచ్చాయి. సినిమాలే కాకుండా ఐశ్వర్య రాజేష్ సోషల్ మీడియాలో సైతం ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. ఎప్పటికప్పుడు తన తాజా ఫొటోషూట్ ఫొటోలను షేర్ చేస్తూ ఉంటారు. అయితే ఎప్పుడూ కూడా లిమిట్ దాటింది లేదు. కానీ ఇటీవలికాలంలో ఆమెలో చాలా మార్పు కనిపిస్తోంది. ఈ మధ్య ఆమె స్పెషల్ ఫొటో షూట్‌ల పేరుతో ఎక్స్‌పోజ్ చేస్తూ, సోషల్ మీడియాలో ఫొటోలను షేర్ చేస్తున్నారు. దీంతో సినీ ప్రేక్షకులే కాదు ఆమె ఫ్యాన్స్ సైతం ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే, ఇప్పటి వరకు ఆమె హోమ్లీ గర్ల్ గానే కనిపించింది. ప్రేక్షకులు కూడా ఆమెను అలాగే ఇష్టపడుతూ వచ్చారు. కానీ, ఒక్కసారిగా ఇలా గ్లామర్ టచ్ ఇవ్వడంతో ఆమె ఫ్యాన్సే కాదు, నెటిజన్లు కూడా ఆశ్చర్యపోతున్నారు. మరి కాంపిటేషన్‌లో తనూ ఉండాలని అనుకుంటుందో, లేదంటే గ్లామర్ టచ్ ఇవ్వకుంటే అవకాశాలు రావని అనుకుంటుందో తెలియదు కానీ.. తను కూడా ఎక్స్‌పోజింగ్‌కు రెడీ అన్నట్లుగా సిగ్నల్స్ పంపుతుంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు ఆ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. హోమ్లీని పక్కనెట్టి గ్లామర్‌ని నమ్ముకుంటున్న ఈ భామకు ముందు ముందు ఎలాంటి అవకాశాలు వరిస్తాయో చూడాలి.

# నేడు వరుణ్ తేజ్ మట్కా ఫస్ట్ లుక్ విడుదల



మెగా హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం వెయిట్ చేస్తున్నాడు. 2019లో ఆయన నటించిన గద్దలకొండ గణెళిష్ తర్వాత వచ్చిన గని, ఈ3, గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్ చిత్రాలలో ఒక్క సినిమా కూడా హిట్ కాలేదు. వరుణ్ తేజ్ ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న పాన్ ఇండియా సినిమా మట్కా పైనే ఉన్నాయి. మట్కాతో హిట్ కొట్టి మళ్లీ ఫామ్‌లోకి రావాలని చూస్తున్నాడు ఈ మెగా హీరో. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను ఆగష్టు 11న ఉదయం 11.07 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 1958-1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. ఇప్పటికే సగ భాగానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

# ఊటీలో సూర్య చిత్రం షూటింగ్

## - స్వల్పంగా గాయపడ్డ హీరో

దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో హీరో సూర్య తన 44 వ సినిమా చేస్తున్న సినిమా శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. తాజాగా ఈ సినిమా సెట్స్‌లో చిన్న యాక్సిడెంట్ జరిగినట్లుగా నిర్మాత పాండ్యన్ తెలియజేశారు. ఈ యాక్సిడెంట్‌లో హీరో సూర్యకు స్వల్ప గాయం అయిందని, వెంటనే హాస్పిటల్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించామని నిర్మాత పాండ్యన్ తెలిపారు. ఈ యాక్సిడెంట్‌లో సూర్య తలకు గాయమైనట్లుగా ఆయన చెప్పుకొచ్చారు. సూర్య44 సినిమా సెట్స్‌లో చిన్న యాక్సిడెంట్ జరిగింది. హీరో సూర్య తలకు చిన్న గాయమైంది. ట్రీట్‌మెంట్ కూడా పూర్తయింది. అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. త్వరలోనే మళ్లీ సూర్య యాక్టివ్‌గా షూటింగ్‌లో పాల్గొంటారు.. అని నిర్మాత రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ సినిమా ఊటీలో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఇటీవల అండమాన్‌లో షూటింగ్ పూర్తి చేసుకుని.. మేకర్స్ ఊటీకి షెడ్యూల్ ప్రారంభించారు. ప్రస్తుతం సూర్య సేఫ్‌గా ఉన్నారని, డాక్టర్స్ ఆయనకు విశ్రాంతి అవసరమని చెప్పినట్లుగా తెలుస్తోంది. సూర్య44 సినిమా విషయానికి వస్తే.. గ్యాంగ్‌స్టర్ డ్రామా కోసం టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ కార్తీక్ సుబ్బరాజ్‌తో చేతులు కలిపారు. 2ఆ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సహ నిర్మాతలుగా స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ రాజశేఖర్ కర్పూరసుందరపాండియన్, కార్తికేయ సంతానం వ్యవహరిస్తున్నారు. రీసెంట్‌గా సూర్య బర్త్‌డేని పురస్కరించుకుని ఈ సినిమా నుంచి స్పెషల్ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఇందులో సూర్య బాడ్ యాష్‌గా కనిపించారు. గ్యాంగ్‌స్టర్‌గా అతని స్టాం÷–రగ్ స్క్రీన్ ప్రెజెన్స్ థ్రిల్లింగ్ రైడ్‌కు హామీ ఇచ్చినట్లుగా ఉంది. సూర్య సరసన పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రంలో జోజు జార్జ్, కరుణాకరన్, జయరామ్ వంటి వారు ఇతర పాత్రలలో నటిస్తున్నారు.

